విద్యుత్ కాంట్రాక్టు కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

ప్రజాశక్తి - కడప అర్బన్ : విద్యుత్ కాంట్రాక్టు కార్మికుల సమస్యలు పరిష్కరించాలని యునైటెడ్ ఎలక్ట్రిసిటీ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా శుక్రవారం నగరంలోని విద్యుత్ భవన్ వద్ద కడప జిల్లా కమిటీ ఆధ్వర్యంలో వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా యునైటెడ్ ఎలక్ట్రికల్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి.సుదర్శన్ రెడ్డి, యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు కామనూరు శ్రీనివాస్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు కె. శ్రీనివాసులు, ఎస్ఇ కార్యాలయంలో డిఇ టెక్నికల్ వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరారు. విద్యుత్ సంస్థలో పనిచేస్తున్న ప్రతి కాంట్రాక్ట్ కార్మికున్ని రెగ్యులర్ చేయాలన్నారు. షిఫ్ట్ ఆపరేటర్లను విధుల్లోకి తీసుకోవాలని కోరారు. గిరి, మాణిక్యం, మహేశ్వర్ రెడ్డి, రామిరెడ్డి, గంగాధర్ నాయక్, బాలక్రిష్ణ, హుసేన్, దుగ్గిరెడ్డి, బాబు,రమణారెడ్డి, శేఖర్, కొండ్స్, శివనాగేంద్ర రెడ్డి, చెన్నయ్య, మహేష్ పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో
ఇద్దరు మహిళా కూలీలు దుర్మరణం

- ఆటోను ఢీకొన్న లారీ
- మరో 15 మందికి తీవ్ర గాయాలు
- లారీతో సహా డ్రైవర్ పరార్
- బాధితులను పరామర్శించిన కదిరి ఎమ్మెల్యే కందికుంట ప్రసాద్

అక్కడికక్కడే మృతి చెందిన నాగమ్మ

ప్రజాశక్తి - పులివెందుల టౌన్/కడప అర్బన్

రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మహిళలు దుర్మరణం చెందారు. ఆటోను లారీ ఢీకొన్న సంఘటనలో వారు మృత్యువాత పడ్డారు. మరో 15 మందికి గాయాలయ్యాయి. శుక్రవారం పట్టణంలోని కదిరి రింగ్ రోడ్డుకు కిలోమీటర్ దూరంలో ఉన్న కదిరి రోడ్డు మార్గంలో రోడ్డు ప్రమాదం జరిగింది. సత్య సాయి జిల్లా కదిరి నియోజకవర్గంలోని ఐబ్రేపల్లె చెందిన కూలీలు పనుల కోసం పులివెందులకు ఆటోలో బయలు దేరారు. ఆటో పులివెందుల పట్టణ పరిధిలోని కదిరి రోడ్డు మార్గం వద్దకు రాగానే వెనక నుంచి లారీ వేగంగా ఢీకొంది. ప్రమాదంలో ఆటోలో ప్రయాణిస్తున్న నాగమ్మ (65) అక్కడికక్కడే మృతిచెందారు. మరో మహిళ కదిరమ్మ (45) కడప రిమ్స్‌లో చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి మృతిచెందారు. ఆటోలోని మరో 15 మందికి గాయాలయ్యాయి. విషయం తెలుసుకున్న పులివెందుల పట్టణ పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని గాయపడిన వారిని 108 వాహనం ద్వారా పులివెందుల ఏరియా ఆస్పత్రికి తరలించారు. వీరిలో మరో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉంది. ఇదిలా ఉండగా ఆటోను ఢీకొట్టిన డ్రైవర్ లారీతో సహా పరారిలో ఉన్నారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

బాధితులను పరామర్శించిన కదిరి ఎమ్మెల్యే

కడప - కదిరి మార్గంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడి కడప రిమ్స్‌లో చికిత్స పొందుతున్న శ్రీ సత్యసాయి జిల్లా తలుపుల మండలం ఐబ్రేపల్లి చెందిన కూలీలను కదిరి ఎమ్మెల్యే కందికుంట ప్రసాద్ పరామర్శించారు. మృతిచెందిన ఇద్దరు మహిళా కూలీల కుటుంబాలకు ఆర్థిక సాయం అందేలా చర్యలు తీసుకుంటానని, గాయపడిన వారికి అండగా ఉంటానని హామీ ఇచ్చారు. గాయపడిన వారికి మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్యులకు సూచించారు.

రోడ్డుపక్కన లోయలో పడిన ఆటో

చికిత్స పొందుతున్న మహిళను పరామర్శిస్తున్న కదిరి ఎమ్మెల్యే ప్రసాద్

జిల్లాలో చేనేతలకు
ప్రపంచ స్థాయి గుర్తింపు తీసుకొస్తాం : కలెక్టర్

ప్రజాశక్తి - కడప

జిల్లాలో ఉత్పత్తయ్యే చేనేతలకు ప్రపంచ స్థాయి గుర్తింపును తీసుకువచ్చేందుకు ప్రభుత్వం నుంచి అన్ని విధాల సహాయ సహకారాలు అందేలా చర్యలు చేపడతామని కలెక్టర్ శివశంకర్ లోతేటి పేర్కొన్నారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో జిల్లా చేనేత, జౌళి సంక్షేమ శాఖ సహాయ సంచాలకులు నాగరాజ రావు అధ్యక్షతన జిల్లాలోని మైలవరం మండలంలో టెక్స్ టైల్ పార్కు అభివృద్ధి పనుల పురోగతిపై చేనేత కార్మిక సంఘాల కమిటీ సభ్యులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో చేనేతలకు పూర్వవైభవం తీసుకురావడంతో పాటు ప్రపంచ మార్కెట్‌లో మన చేనేత ఉత్పత్తులకు మంచి గుర్తింపును తీసుకొచ్చేందుకు చర్యలు చేపడతామన్నారు. చేనేత కుటుంబాల ఆర్థిక అభివృద్ధి కోసం చేనేత, జౌళి శాఖ ద్వారా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనేక అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతోందన్నారు. మగ్గాలనే నమ్ముకొని జీవనోపాధి పొందుతున్న జిల్లా చేనేత వృత్తిదారులను ఆదుకునేందుకు, చేనేత వృత్తిని ప్రోత్సహించడానికి దాదాపు 3000 మందికి ఉపాధి అవకాశాలు అందేలా రాష్ట్ర ప్రభుత్వం జిల్లాలోని మైలవరం మండల పరిధిలో టెక్స్ టైల్ పార్కును ఏర్పాటు చేస్తోందన్నారు. 2005-06 ఆర్థిక సంవత్సరంలో 68.18 ఎకరాల్లో 118 ప్లాట్లతో ఈ పార్క్ ను అభివృద్ధి చేసేందుకు నాంది పలకడం జరిగిందని ప్రస్తుతం ఆ సంఖ్య 124 కు చేరిందన్నారు. ఇందుకు గాను కేంద్ర ప్రభుత్వం రూ. 5.99 కోట్లు , రాష్ట్ర ప్రభుత్వం 1.39 కోట్లు కలిపి మొత్తం రూ. 7.38 కోట్లను కేటాయించాయని చెప్పారు. ఇప్పటివరకు రూ. 3.85 కోట్లు నిధులను ప్రభుత్వం విడుదల చేసిందన్నారు. కాగా ల్యాండ్ డెవలప్మెంట్, రోడ్లు, భవనాల నిర్మాణం, క్లినిక్, క్యాంటీన్, పవర్, నీటి సరఫరా తదితర అభివృద్ధి మౌలిక సదుపాయాల పనులకు రూ. 2.78 కోట్లు ఖర్చు చేశారని తెలిపారు. టెక్స్ టైల్ పార్కులో యూనిట్ల స్థాపన కోసం ప్రస్తుతం మొత్తం 124 ప్లాట్లు కేటాయించామని, ఇప్పటికే 43 మంది దరఖాస్తు చేసుకొని ప్లాట్లు సొంతం చేసుకోగా ఇంకా 81 ప్లాట్లు అందుబాటులో ఉన్నాయని వివరించారు. వారి ఉత్పత్తులకు మార్కెట్ సౌకర్యం కల్పించడానికి ప్రభుత్వం అన్ని రకాలుగా సహాయ సహకారాలు అందించనుందన్నారు. జిల్లాలో ఉత్పత్తవుతున్న చేనేత వస్త్రాలను చూసిన జిల్లా కలెక్టర్ మంత్రముగ్ధులై. . ఇంతటి కళను జిల్లాకే పరిమితం చేయడం కాదని, ప్రపంచ స్థాయిలో గుర్తింపు తీసుకువచ్చేలా కృషిచేస్తామని తెలిపారు. కార్యక్రమంలో పరిశ్రమల శాఖ జీఎం జయలక్ష్మి, ఏపీ ఐఐసి డిప్యూటీ జెడ్ఎం కమలాకర్, యూనియన్ బ్యాంకు ఆర్ఎం లక్ష్మి తులసి, సంబంధిత అధికారులు, జిల్లా చేనేత జౌలిశాఖ అధికారులు, చేనేత సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

చేనేత వస్త్రాలను పరిశీలిస్తున్న కలెక్టర్ శివశంకర్ లోతేటి

భూకబ్జాదారుడిని వెంటనే అరెస్టు చేయాలి : వ్య.కా.స

ప్రజాశక్తి - కడప అర్బన్

బద్వేల్ మండల పరిధిలోని సి.కొత్తపల్లి రెవెన్యూ పొలం సర్వే నంబర్ 54లో పేదలు గుడిసెలు వేసుకుని 6 నెలల నుంచి జీవనం సాగిస్తున్నారని, వారిపై టిడిపి నాయకుడు రామచంద్రారెడ్డి, రౌడీముకలను తీసుకుని వచ్చి మహిళలను నిర్దాక్షిణ్యంగా రాడ్లతో, కట్టెలతో భౌతిక దాడులకు పాల్పడ్డారని వీరిని వెంటనే అరెస్టు చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జి.శివకుమార్, వి.అన్వేష్ డిమాండ్ చేశారు. కడప జిల్లా కేంద్రంలో శుక్రవారం వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బద్వేల్ మండల పరిధిలోని సి.కొత్తపల్లి రెవెన్యూ పరిధిలో ప్రభుత్వ భూములు మున్సిపల్ పరిధిలోకి 5 కిలోమీటర్లు కూడా లేదని తెలిపారు. రెవెన్యూ అధికారులు వాటిని ఉల్లంఘించి రాజకీయ పలుకుబడి కలిగిన వారికి దొంగ పాసు పుస్తకాలు ఆన్‌లైన్‌లో పుట్టించారని పేర్కొన్నారు. 12 సంవత్సరాల నుంచి అసైన్డ్ భూములకు అసైన్మెంట్ కమిటీ సమావేశాలే నిర్వహించలేదని తెలిపారు. అటువంటి అప్పుడు ప్రభుత్వ భూములు ఏ ఒక్కరికి ఇచ్చేందుకు మండల రెవెన్యూ అధికారులకు అనుమతి లేదని చెప్పారు. సి.కొత్తపల్లిలో ఎకరం రూ. కోటి విలువ చేసే భూముల పట్ల రెవెన్యూ అధి కారులు చాలా నిర్లక్ష్యంగా వ్యవహ రించటం వల్ల భూకబ్జాదారులు బిజి వేముల రామచంద్రరెడ్డి, రామకృష్ణారెడ్డి, కృష్ణారెడ్డి కంచలేసుకుని ఎస్టేట్లుగా మలుచుకుంటున్నారని పేర్కొన్నారు. వారి భూములన్ని ప్రభుత్వం స్వాధీనం చేసు కోవాలని డిమాండ్ చేశారు. పేదలు, మహిళలపైన భూకబ్జాదారుడైన బిజివేముల రామచంద్ర రెడ్డి ఆధ్వర్యంలో దాదాపు 15 మంది రౌడీ మూకలు వచ్చి భౌతిక దాడులకు పాల్పడ్డారని తెలిపారు. వారందరినీ 108 ప్రభుత్వ వాహనంలో బద్వేల్ ఆసుపత్రికి తరలించారని పేర్కొన్నారు. బాధితుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి భూకబ్జాదారులైన రామచంద్ర రెడ్డి, వారి అనుచరులను వెంటనే అరెస్టు చేయాలని కోరారు.

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న శివకుమార్, అన్వేష్

భూ సేకరణలో పెండింగ్ పనులు పూర్తి

ప్రజాశక్తి - కడప

జాతీయ రహదారుల అభివృద్ధి పనుల్లో భాగంగా ప్రభుత్వ లక్ష్యం మేరకు జిల్లాలో చేపడుతున్న భూసేకరణ, అటవీ, పర్యావరణ అభ్యంతరాల క్లియరెన్స్ ప్రక్రియలను పూర్తి చేయడం జరిగిందని కలెక్టర్ శివశంకర్ లోతేటి పేర్కొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న జాతీయ రహదారుల అభివృద్ధి, విస్తరణ పనులకు సంబంధించి భూ సేకరణ తదితర అంశాలపై శుక్రవారం విజయవాడ నుంచి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. కార్యక్రమానికి కలెక్టరేట్ బోర్డు మీటింగ్ హాలు నుండి కలెక్టర్ శివశంకర్ లోతేటి తోపాటు జెసి అదితి సింగ్, డిఎఫ్ఒ సందీప్ రెడ్డి లు హాజరయ్యారు. విసి ముగిసిన అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఒక దేశం అభివృద్ధి చెందాలంటే ప్రధానంగా రహదారి వ్యవస్థ బాగుండాలని తెలుపుతూ జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసే ప్రక్రియలో భాగంగా రహదారులను విస్తృత పరిచి రవాణా వ్యవస్థను మరింత సులభతరం చేసేందుకు కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక చర్యలు చేపట్టడం జరుగుతోందన్నారు. అందులో భాగంగా జిల్లా మీదుగా వెళ్తున్న జాతీయ రహదారులు, రైల్వే లైన్ల నిర్మాణం, వాటి అభివృద్ధికి అదనంగా చేపడుతున్న భూసేకరణ పనులను వేగవంతం చేయడం జరుగుతోందన్నారు. ఈ ప్రక్రియలో ఎదురయ్యే ఫారెస్ట్, పర్యావరణ అభ్యంతరాలు, సవాళ్లు, కోర్టు కేసులు సంబంధిత అంశాలను అధిగమించామన్నారు. ప్రభుత్వ లక్ష్యం మేరకు భూసేకరణకు సంబంధించి భూముల కన్వర్షన్, మ్యుటేషన్ ప్రక్రియలను పూర్తి చేయడం జరిగిందన్నారు. అనంతరం జిల్లాలో జరుగుతున్న జాతీయ రహదారుల అభివృద్ధి పనులు, భూసేకరణ పనులకు సంబందించి ఇప్పటికే రిలీజ్ చేసిన అవార్డు వివరాల గురించి సంబందిత అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్షించారు. కార్యక్రమంలో కడప, పులివెందుల ఆర్డీవోలు వెంకటపతి, వెంకటేశ్వర్లు, ఎన్ హెచ్ ఏఐ పీడి వేణుగోపాల్, ఆర్అండ్‌బి నేషనల్ హైవే ఇఇ విజయ్ భాస్కర్ రెడ్డి, ఫారెస్ట్, భూసేకరణ, రెవెన్యూ శాఖల ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

మొదటి ఇన్నింగ్స్‌లో నెల్లూరు ఆధిక్యత

ప్రజాశక్తి - కడప

ఎసిఎ అండర్- 19 గ్రూప్- బి అంతర్ జిల్లాల క్రికెట్ టోర్నమెంట్‌లో భాగంగా వైఎస్ రాజారెడ్డి స్టేడియంలో నిర్వహించిన మ్యాచ్‌లో చిత్తూరు జట్టుపై మొదటి ఇన్నింగ్స్ లో నెల్లూరు జట్టు ఆధిక్యత సాధించింది. మొదటి ఇన్నింగ్స్ లో చిత్తూరు జట్టు 190 పరుగులు చేసింది. 5 వికెట్ల నష్టానికి 166 పరుగుల ఓవర్ నైట్ స్కోరుతో రెండవ రోజు బ్యాటింగ్ ప్రారంభించిన నెల్లూరు జట్టు తన మొదటి ఇన్నింగ్స్ లో 89.2 ఓవర్లలో 381 పరుగులకు అన్ని వికెట్లు కోల్పోయింది. ఎస్ ఎస్ హమీద్ అద్భుతంగా బ్యాటింగ్లో రాణించి 137 పరుగులు (సెంచరీ) చేశాడు. మన్విత్ రెడ్డి 52 పరుగులు చేశాడు. చిత్తూరు దట్టులోని స డి. బాలాజీ 4, చరణ్జిత్ 3 వికెట్లు తీసుకున్నారు. అనంతరం రెండవ ఇన్నింగ్స్ ప్రారంభించిన చిత్తూరుతట్టు రెండవ రోజు ఆటో సమయానికి 35.0 ఓవర్లలో 2 వికెట్ల నష్టానికి 176 పరుగులు చేసింది. ఆ జట్టులోని లోహిత్ లక్ష్మీనారాయణ బ్యాటింగ్‌లో అద్భుతంగా రాణించి 100 పరుగులు (సెంచరీ) చేసి నాటౌట్ గా నిలిచాడు. చరణ్జిత్ 57 పరుగులు చేశాడు. **భారీ స్కోరు దిశగా కృష్ణా జట్టు..** కెఒఆర్ఎం క్రికెట్ మైదానంలో జరుగుతున్న మ్యాచ్‌లో కృష్ణా జట్టు భారీ స్కోరు దిశగా ప్రయాణిస్తుంది. ఒక వికెట్ నష్టానికి 16 పరుగుల ఓవర్ నైట్ కోరుతూ రెండవ రోజు బ్యాటింగ్ ప్రారంభించిన కృష్ణా జట్టు రెండవ రోజు ఆట ముగిసే సమయానికి 96.0 ఓవర్లలో 6 వికెట్లు నష్టానికి 315 పరుగుల భారీ స్కోరు చేసింది. ఆ జట్టులోని ధనుష్ బ్యాటింగ్లో అద్భుతంగా రానించి 135 పరుగులు (సెంచరీ)చేశాడు. శ్రీ నిచ్చయ్ నిత్య 87 పరుగులు చేశాడు. వెస్ట్ గోదావరి జట్టులోని డి. యశ్వంత్ 3 వికెట్లు తీసుకున్నాడు. **మొదటి ఇన్నింగ్స్ డిక్లేర్ చేసిన విశాఖపట్నం..** కెఎస్ఆర్ఎం క్రికెట్ మైదానంలో జరుగుతున్న మ్యాచ్ 432 పరుగుల వద్ద విశాఖపట్నం జట్టు మొదటి ఇన్నింగ్స్ డిక్లేర్ ప్రకటించింది. ఒక వికెట్ నష్టానికి 82 పరుగుల ఓవర్ నైట్ స్కోరుతో రెండవ రోజు బ్యాటింగ్ ప్రారంభించిన విశాఖపట్నం జట్టు 92.0 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 432 పరుగులు చేసి తన మొదటి ఇన్నింగ్స్ ను డిక్లేర్ చేసింది. కెఎస్ఎస్ ప్రసాద్ బ్యాటింగ్‌లో అద్భుతంగా రానించి 121 పరుగులు (సెంచరీ) చేసి నాటౌట్ గా నిలిచాడు. బి. యశ్వంత్ 90, ఈశ్వర్ రిత్విక్ 55 పరుగులు చేశారు. శ్రీకాకుళం జట్టులోని ప్రద్నేష్ సాయి 2, జున్నారావు 2 వికెట్లు తీసుకున్నారు.



తలపడుతున్న చిత్తూరు, నెల్లూరు జట్లు

ఫైనాన్సర్ వేధింపులు తాళలేక
యువకుడు ఆత్మహత్య

ప్రజాశక్తి-చెన్నూరు

ఫైనాన్సర్ వేధింపులు తాళలేక ఓ వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడ్డారు. మండలంలోని ఉప్పరపల్లి గ్రామానికి చెందిన గాజులపల్లె శివనాథరెడ్డి (41) మన స్థానికి గుర్రై గురువారం రాత్రి తన ఇంటిలో ఆత్మహత్య చేసుకున్నారు. సిఐ నారాయణ యాదవ్, పోలీసుల కథనం మేరకు.. గాజులపల్లి శివనాథరెడ్డి కడపలో ఒక ప్రయివేటు ట్రావెల్స్‌లో పనిచేసేవారు. అతనికి ఆర్థిక ఇబ్బందులు ఉన్న కారణంగా కడప నబికోట్ కు చెందిన కొప్పర్తి మోహన్‌రెడ్డి అనే ఫైనాన్సర్ వద్ద రూ. 1.72 అప్పు చేశారు. విడతల వారికి తీసుకున్న అప్పును చెల్లిస్తూనే ఉన్నారు. ఈ క్రమంలో ఫైనాన్సర్ మోహన్‌రెడ్డికి అతను దాదాపు రూ. 6.80 లక్షల వరకు చెల్లించారు. అయినప్పటి సదరు ఫైనాన్సర్ తనకు ఇంకా బాకీ ఉన్నాడని, వేధించడమే కాకుండా గత నెల 31న కడప 7 రోడ్ల కూడలి వద్ద రాత్రి 10 గంటల సమయంలో శివనాథరెడ్డిని దుర్భాషలాడుతూ అవమానకరంగా మాట్లాడమే కాకుండా అతని వద్ద ఉన్న రూ. 7 వేలను మోహన్‌రెడ్డి లాక్కెల్లాడు. అనంతరం మృతుడు శివనాథరెడ్డి ఇంటికి వెళ్లి జరిగిన విషయాన్ని తన భార్య గంగాదేవికి చెప్పుకొని తీవ్రంగా బాధపడ్డారు. ఈ అవమానాన్ని జీర్ణించుకోలేక మన స్థానికి గుర్రై గురువారం రాత్రి తన ఇంట్లో ఆత్మహత్య చేసుకున్నారని పోలీసులు పేర్కొన్నారు. కాగా మృతుని భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని కడప రిమ్స్‌కు తరలించారు. మృతునికి ఒక కుమార్తె కుమారుడు ఉన్నారని పోలీసులు తెలిపారు.

మృతిచెందిన గాజులపల్లె శివనాథరెడ్డి(ఫైల్‌ఫోటో)

ధోని ట్రోఫీ పోస్టర్ ఆవిష్కరిస్తున్న సలావుద్దీన్

క్రీడలను ప్రోత్సహిస్తాం

ప్రజాశక్తి - కడప అర్బన్ : క్రీడలను ప్రోత్సహిస్తామని, క్రీడాకారులకు అన్ని విధాలుగా ఆదుకుంటామని ప్రముఖ సంఘ సేవకుడు సయ్యద్ సలావుద్దీన్ తెలిపారు. ధోని ట్రోఫీ 2024 షెడ్యూల్ లాంచ్ వైవి స్ట్రీట్ లోని ఆయన కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రముఖ క్రికెటర్ ధోనీ భారత దేశ క్రికెట్ అభివృద్ధికి ఎంతగానో ఉపయోగపడ్డారని తెలిపారు. యువ క్రీడా కారులకు సూచనలు,సలహాలు ఇవ్వడంతో ఇప్పుడు ముందున్నారని గుర్తు చేశారు.ఆయన క్రికెట్ క్రీడాకారులను ఎంతగానో ప్రోత్సహిస్తున్నారని కొని యాడారు. కె.కె.ఆర్ అధ్యక్షుడు తారిక్ అలీ ద్వార ఎంతో మంది క్రీడాకారులకు అవకాశాలు ఇచ్చారన్నారు.తారిక్ అలీ మాట్లాడుతూ ధోని ట్రోఫీ ఈనెల 3 నుంచి ప్రారంభమవుతుందని పేర్కొన్నారు. నగరంలోని 4 జట్లు పాల్గొం ఃటాయని తెలిపారు. కార్యక్రమంలో తాజ్, బాలాజీ, నిర్వాహకులు పాల్గొన్నారు.

వైవీయూతో నీటిపారుదల శాఖ ఎంఒయు

ప్రజాశక్తి- కడప అర్బన్ : యోగి వేమన విశ్వవిద్యాలయం ఎర్త్ సైన్స్ విభాగం, యోగివేమన సాంకేతిక కళాశాల సివిల్ ఇంజినీరింగ్ విభాగంతో ప్రభుత్వ నీటిపారుదల శాఖ కడప మధ్య పరస్పర అవగాహన ఒప్పందం కుదిరింది. శుక్రవారం విశ్వవిద్యాలయ విసి ప్రొఫెసర్ కె. కృష్ణారెడ్డి సమక్షంలో రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎస్. రఘునాథరెడ్డి, కడప నీటిపారుదల శాఖ చీఫ్ ఇంజనీర్ (ప్రాజెక్ట్) ఎస్.మల్లికార్జున రెడ్డి ఒప్పంద పత్రాలపై సంతకాలు చేసి వాటిని పరస్పరం మార్చుకున్నారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఆధునిక జియో స్పేషియల్ సాంకేతిక వనరులు, అలానే మానవ వనరుల పరస్పర వినియోగం చేసుకోవడానికి పరస్పరం అంగీకరించారు. నీటిపారుదల శాఖ కడప వారికి కావాల్సిన జియో స్పేషియల్ మోడలింగ్, డ్యాములు, కాలువల అలైన్మెంట్ నిర్ధారణకు కావాల్సిన విధానంపై అవగాహన కుదుర్చుకున్నారు. .రాయలసీమలో నీటిపారుదల శాఖ విశ్వవిద్యాలయంతో చేసుకున్న తొలి ఒప్పందమని ఆ శాఖ అధికారులు సంతోషం వ్యక్తం చేశారు

జాతీయ పతాక రూపకర్త 'పింగళి'

ప్రజాశక్తి - కడప అర్బన్

పింగళి వెంకయ్య భారత స్వాతంత్ర సమరయోధుడు, జాతీయ పతాక రూపకర్త అని డాక్టర్ వైఎస్ఆర్ ఆర్కిటెక్చర్ అండ్ ఫైన్ ఆర్ట్స్ యూనివర్సిటీ ఇంచార్జి విసి ఆచార్య జి.విశ్వనాథ కుమార్ అన్నారు. శుక్రవారం యూనివర్సిటీలో పింగళి వెంకయ్య 148వ జయంతి వేడుకల సందర్భంగా చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా విసి మాట్లాడుతూ మన పతాకంలోని త్రివర్ణ పతాకం అనేది భారతీయ ప్రజాస్వామ్యం మూడు స్తంభాల నిలబెట్టడం అని తెలియజేశారు. పింగళి వెంకయ్య 1876, ఆగస్టు 2 తేదీన ఆంధ్రప్రదేశ్ లోని బట్లపెనుమర్రు గ్రామంలో జన్మించారని తెలిపారు. మన అచ్చ తెలుగు బిడ్డ పింగళి వెంకయ్య జాతీయ పతాక రూప శిల్పిని దేశం దాదాపు మరిచిపోయిందని పేర్కొన్నారు. 1916లో అతను జండాలపై ఒక బుక్లెట్ ప్రచురించారని, ఈ బుక్లెట్ పేరు ఏ నేషనల్ ఫ్లాగ్ ఫర్ ఇండియా ఇందులో 24 డిజైన్లు జెండాలు ఉన్నాయని పేర్కొన్నారు. ఆ తర్వాత విజయవాడలో గాంధీని కలిసినప్పుడు ఆ బుక్లెట్‌ని చూపించారని గాంధీజీ డిజైన్‌ని చూసి సంతోషించి జాతీయ పతాకం ఆవశ్యకతను గురించి 1921 లో జరిగిన జాతీయ కాంగ్రెస్ సమావేశంలో దానిని రూపొందించాల్సిందిగా వెంకయ్యను కోరారని తెలిపారు. పింగళి వెంకయ్య రూపొందించిన జెండాలో కుంకుమ, ఆకుపచ్చ రంగులు మాత్రమే ఉంటాయని చెప్పారు. కార్యక్రమంలో ఇన్‌ఛార్జి రిజిస్ట్రార్ రాజేష్ కుమార్ రెడ్డి, నేషనల్ ఈవెంట్ కో-ఆర్డినేటర్ మనోహర్ రావ్, వివిధ విభాగాల కోఆర్డినేటర్లు పాల్గొన్నారు. **కడప:** జాతీయ జెండా రూపకర్త పింగళి వెంకయ్య అని 28వ డివిజన్ మాజీ ఇన్‌ఛార్జి షామీర్ అన్నారు. శుక్రవారం హబీబుల్లా వీధిలో నందమూరి బాలకృష్ణ అభిమాన సంఘం ఉపాధ్యక్షులు అల్లా బకాష్ కార్యాలయంలో పింగళి వెంకయ్య జయంతి వేడుకలు నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో రాయల్ కరీం సేవా సమితి వ్యవస్థాపకులు అబ్దుల్ షేక్ రాయల్ కరీముల్లా, అబ్దుల్లా, బాబు పాల్గొన్నారు. **వేంపల్లె :** భారత జాతీయ జెండా రూపకర్త పింగళి వెంకయ్యకు ట్రిపుల్ ఐటీలో ఘన నివాళులర్పించారు. శుక్రవారం పింగళి వెంకయ్య జయంతి వేడుకలను ఇడుపులపాయ ట్రిపుల్ ఐటీ క్యాంపస్ ఏర్పాటు చేసి చిత్ర పటానికి డైరెక్టర్ కుమార స్వామి గుప్తా నివాళులర్పించారు. కార్యక్రమంలో పరిపాలనాధికారి డాక్టర్ రవికుమార్, ఆర్థిక అధికారి కోటేశ్వరి, అకాడమిక్ డీన్ రత్నకుమారి, సిఇఒ రమేష్, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ మధుసూదన్, పిఆర్ఓ తిరుపతి రెడ్డి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కేరళ వరద బాధితులకు విరాళాల సేకరణ

ప్రజాశక్తి - ఒంటిమిట్ట

కేరళ వరద బాధితులకు శుక్రవారం మండల కేంద్రంలో వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో విరాళాలు సేకరించారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అన్వేష్ మాట్లాడుతూ దేశంలోనే కనివిని ఎరగని రీతిలో కేరళను భారీ వర్షాలు ముంచెత్తాయన్నారు. గ్రామాలకు గ్రామాలే నీటిలో కొట్టుకుపోయాయని పేర్కొన్నారు. వందలాది మంది చనిపోయారని, వారి కుటుంబాలకు ఆర్థిక సాయం చేయాలనే ఉద్దేశంతో వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు విరాళాలు సేకరిస్తున్నామని, ప్రజలు మానవతా దృక్పథంగా సాయం చేయాలని కోరారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కె.నర్సయ్య సహాయ కార్యదర్శి సురేష్ బాబు మండల అధ్యక్షులు రాము నరసింహ పాల్గొన్నారు.

పాఠశాల పిల్లలకు మెరుగైన వైద్యం అందించాలి

ప్రజాశక్తి - బద్వేలు : జులై 31న అట్లూరు మండలం పెద్ద కామసముద్రం ప్రభుత్వ పాఠశాలలో అడ్డంగా వేసిన కరెంటు స్తంభాలు మీదపడి ఐదుగురి విద్యార్థులు గాయపడ్డారని, వారికి కాంట్రాక్టర్ మెరుగైన వైద్యాన్ని అందజేయాలని డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ముడియం చిన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం చికిత్స పొందుతున్న విద్యార్థులను డివైఎఫ్ఐ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో పరామర్శించారు. ప్రమాద వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యుత్ స్తంభాల కాంట్రాక్టర్ బుజ్జి బాబు కనీసం వారిని పలకరించినటువంటి పాపాన పోలేదని, ఇప్పటికైనా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న పిల్లలకు మెరుగైన వైద్యం అందించి, ఆర్థిక సాయం చేయాలని లేని పక్షాన డివైఎఫ్ఐ మిగతా విద్యార్థి యువజన సంఘాలను కలుపుకొని కలెక్టర్, ఎస్పికి ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో డివైఎఫ్ఐ బద్వేల్ పట్టణ అధ్యక్షుడు ఎస్కే మస్తాన్ షరీఫ్, ఉపాధ్యక్షులు ఆంజనేయులు, సహాయ కార్యదర్శి నరసింహ తదితరులు పాల్గొన్నారు.

'సీమ'కు వన్నెతెచ్చిన బళ్లారి రాఘవ

ప్రజాశక్తి - కడప అర్బన్

తెలుగు నాటకాన్ని మహోన్నత శిఖరాలకు తీసుకెళ్లిన మహా నటుడు , దేశ విదేశాల్లో తన నటనా వైభవాన్ని చాటి చెప్పి రాయలసీమకు వన్నెతెచ్చిన నటనా చక్రవర్తి బళ్ళారి రాఘవని వైఎస్ఆర్ జిల్లా రచయితల సంఘం అధ్యక్షులు ఆచార్య మూల మల్లికార్జున రెడ్డి అన్నారు. శుక్రవారం కడప రాజీవ్ కల్చరల్ క్లబ్బులో బళ్లారి రాఘవ 145 వ జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మల్లికార్జున రెడ్డి మాట్లాడుతూ నాటక రంగ చరిత్రలో 20వ శతాబ్దం పూర్వార్ధం రాఘవ యుగంగా చెప్పవచ్చునని, ఆయన యూరప్ దేశమంతా పర్యటించి నాటకరంగ మెలకువలు తెలుసుకొని తెలుగు నాటక రంగానికి నూతన సొబగులు చేకూర్చారని అన్నారు. డాక్టర్ పాలెం వేణుగోపాల్ మాట్లాడుతూ రాఘవకు పఠాన్ రుస్తుం, హిరణ్యకశిపుడు, చాణిక్యుడు,దుర్యోధనుడు, కీచకుడు, హరిశ్చంద్రుడు, దశరథుడు, రావణుడు, ప్రతాపరుద్రుడు,రామదాసుమొదలైన పాత్రలు గొప్ప కీర్తి తెచ్చాయని అన్నారు. జీవకళ సత్యనారాయణ మాట్లాడుతూ రాఘవ నటులుగా ఎంత గొప్పవారో దర్శకునిగా,నాటక రచయితగా అంతే ప్రతిభావంతుడని అన్నారు. దేవరశెట్టి గంగయ్య మాట్లాడుతూ ఆయన విదేశీ పర్యటన ముగించుకుని భారతదేశం వచ్చి నాటకాల్లో స్త్రీ పాత్రలు స్త్రీలే ధరించాలనే విప్లవాత్మకమైన మార్పు తెచ్చారన్నారు.ఈ సందర్భంగా రచయితల సంఘం వారు నటులుగా గొప్ప పేరు ప్రఖ్యాతులు సంపాదించుకున్న గువ్వల సుబ్బరాయుడు, ఎర్ర మాసుపల్లె నాదెండ్ల చిన్న సుబ్బరాయుడు, తుడుముల దిన్నె ఎర్రమల్లు రామయ్య, ప్రొద్దుటూరు నాగరాజును ఘనంగాసన్మానించారు. కార్యక్రమంలో పట్నం సుబ్బరాయుడు రామసుబ్బయ్య, తిప్పలూరు ఓబులేసు,బాల ఓబయ్య,రామ ప్రసాద్ రెడ్డి పాల్గొన్నారు.

రేపు చిత్రలేఖనం, వ్యాసరచన పోటీలు

ప్రజాశక్తి - కడప అర్బన్

బాలోత్సవం అధ్వర్యంలో ఈనెల 4న చిత్రలేఖనం, వ్యాసరచన పోటీలు స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా నిర్వహిస్తున్నారని, విద్యార్థులు పాల్గొని విజయవంతం చేయాలని డిఇఒ అనురాధ కోరారు. శుక్రవారం తన ఛాంబర్‌లో పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎస్‌వి ఇంజినీరింగ్ కళాశాలలో నిర్వహించే కార్యక్రమం విద్యార్థుల్లో సృజనాత్మకతను పెంపొందించుటకు, ఆటవిడుపుకు తోడ్పడుతుందని చెప్పారు. కడప బాలోత్సవ అధ్యక్షులు గోపాల్ మాట్లాడుతూ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు పురస్కరించుకుని చిత్ర లేఖనం, వ్యాసరచన ఉంటాయన్నారు. ఆదివారం ఉదయం 10 గంటలకు డ్రాయింగ్ పోటీలు, మధ్యాహ్నం 1.30 గంటలకు వ్యాసరచన పోటీలు ఉంటాయన్నారు. కార్యక్రమంలో జెవివి రాష్ట్ర కోశాధికారి రాజశేఖర్ రాహుల్, సునీత, బాలయల్లా రెడ్డి, సుందరయ్య, వెంకటేశ్వర్లు అరుణ, మధుసూధన్, సరస్వతి పాల్గొన్నారు.

కెనరా ఏంజెల్ స్పెషల్ డ్రైవ్ ప్రారంభం

ప్రజాశక్తి - కడప

కెనరా ఏంజెల్ స్పెషల్ డ్రైవ్ అద్భుతమైన ఉత్సాహంతో ప్రారంభమైంది. కెనరా బ్యాంక్ ప్రాంతీయ అధికారి కె. మురళీ మోహన్ కడపలో శుక్రవారం డైనమిక్ ఆటో ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు. ర్యాలీలో పాంప్లెట్‌లు, పబ్లిక్ మెటీరియల్స్ ద్వారా నగరవ్యాప్తంగా సార్వత్రిక అవగాహనను కలిగించింది. కార్యక్రమం ద్వారా బ్యాంకు సేవింగ్స్ ఖాతాలు, ఇతర బ్యాంకు సేవలను వినియోగించు కోవాలని కెనరా బ్యాంకు ప్రాంతీయ అధికారి మురళీ మోహన్ కోరారు. ప్రభుత్వ ప్రాయోజిత పథకాలు వివరించారు. అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని గరిష్టంగా ఖాతాలు తెరవాలని ఈ సందర్భంగా అన్నారు. కార్యక్రమంలో డిఎం రమేష్, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

కరపత్రాన్ని అందజేస్తున్న ప్రాంతీయ అధికారి మురళీమోహన్

అంబేద్కర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎంఆర్‌పిఎస్ నాయకులు

ఎస్‌సి వర్గీకరణ మాదిగలకు భరోసా

ప్రజాశక్తి - ముద్దనూరు

ఎస్‌సి వర్గీకరణ మాదిగలకు భరోసా అని ఎంఐఎఫ్ రాష్ట్ర నాయకులు సాల్మన్ మాదిగ, ఎంఎస్‌పి జిల్లా సీనియర్ నాయకులు నడిపెన్న గంగులయ్య అన్నారు. ఎస్‌సి వర్గీకరణకు అనుకూలముగా సుప్రీం కోర్టుకు తీర్పు ఇవ్వడంతో స్థానిక పాత బస్టాండ్ కూడలిలో శుక్రవారం ఎమ్మార్పీఎస్, ఎంపిఎస్ నాయకులు ఆధ్వర్యంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ ఎస్‌సి రిజర్వేషన్ల వర్గీకరణ కోసం రాష్ట్ర ఎంఆర్‌పిఎస్ నాయకులు మంద కృష్ణ మాదిగ ఆధ్వర్యంలో మూడు దశాబ్దాలుగా చేస్తున్న సుదీర్ఘ పోరాటం నెరవేరిందన్నారు. భారత అత్యున్నత న్యాయస్థానం ఎస్‌సి వర్గీకరణకు చారిత్రాత్మకమైన తీర్పు ఇవ్వడం సంతోషకరమన్నారు. మాదిగల చిరకాల స్వప్నం నెరవేరిందన్నారు. వర్గీకరణకు సహకరించిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు కృతజ్ఞతలు తెలిపారు. జిల్లా నాయకులు పాములేటి, మండల నాయకులు శ్రీకాంత్, ఆది, దర్శనం బాబు, వెంకట్, పవన్ కుమార్, నరసింహులు, కార్యకర్తలు అనిల్ కుమార్, హరికృష్ణ, రాఘవ, విజయ్ పాల్గొన్నారు. **పులివెందుల రూరల్ :** పాత బస్టాండ్ వద్దనున్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి శుక్రవారం నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నాయకులు అంబకపల్లి మున్నయ్య, మిద్దె మురళి మాట్లాడుతూ మాదిగల 30 ఏళ్ల పోరాట కలను సాకారమైందని తెలిపారు. కార్యక్రమంలో శ్రీరాములు టిడిపి ఎస్‌సి సెల్ నాయకులు ఈశ్వరయ్య, సిద్దయ్య, కార్యకర్తలు పాల్గొన్నారు **చాపాడు :** ఎస్‌సి వర్గీకరణకు చంద్రబాబు కట్టుబడి ఉన్నారని జిల్లా టిడిపి అధికార ప్రతినిధి పి మునిశేఖర్ రెడ్డి తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ తొలిసారి ముఖ్యమంత్రి అయిన కొత్తలోనే చంద్రబాబు నాయుడు వర్గీకరణ అంశంపై దృష్టి సారించి దీనిపై పరిశీలనకు రిటైర్డ్ జస్టిస్ పి. రామచంద్రరాజు ఆధ్వర్యంలో కమిషన్‌ను నియమించారన్నారు.. నేడు సుప్రీంకోర్టు చారిత్రాత్మకమైన తీర్పు ఇచ్చిందంటే 30 సంవత్సరాల కిందటే షెడ్యూల్ కులాలలో వెనుకబడిన ఉపకులాలు ఉన్నాయని ఆలోచించిన వ్యక్తి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. సుప్రీంకోర్టు తీర్పు తర్వాత లక్షల మంది మాదిగలతో పాటు 59 ఉపకులాలకు కూడా న్యాయం జరుగుతుం దన్నారు. **బద్వేలు :** ఎస్‌సి రిజర్వేషన్ల వర్గీకరణకు సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు స్వాగతనీయమని, న్యాయం గెలిచిందని ఎంఆర్‌పిఎస్ జిల్లా కో కన్వీనర్ నాగి పోగు ప్రసాద్ పేర్కొన్నారు. శుక్రవారం ప్రధానిమోడీ, ముఖ్యమంత్రి చంద్ర బాబు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్, మందకృష్ణ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో బద్వేలు పట్టణ ఎంఆర్‌పిఎస్ అధ్యక్షులు గొడుగునూరు ప్రతాప్ మాదిగ, జగజ్జీవన్ రావ్ ఆశయ సాధన కమిటీ కార్యదర్శి తలారి రత్నం, పూలే ఆశయ సాధన సమితి ఛైర్మెన్ బద్వేలు గురుమూర్తి, కొలవలి వేణుగోపాల్, ఎంఆర్‌పిఎస్ నాయకులు పాల్గొన్నారు.

తహశీల్దార్లు బాధ్యతల స్వీకరణ

ప్రజాశక్తి - ఖాజీపేట

తహశీల్దార్‌గా సరస్వతి శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. గతంలో ఇక్కడ పని చేస్తున్న వెంకట లక్ష్మి సొంత జిల్లా కర్నూల్ బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా కార్యాలయం సిబ్బంది నూతన తహశీల్దార్ సరస్వతిని కలిసి పుష్ప గుచ్ఛం అందించి ఆహ్వానం పలికారు. అనంతరం ఆమె మాట్లాడుతూ భూ సమస్యలు, రైతుల సమస్యల కోసం కృషి చేస్తానని చెప్పారు. కార్యక్రమం గ్రామ రెవెన్యూ అధికారులు, గ్రామ సహాయకులు పాల్గొన్నారు.

ఒంటిమిట్ట : మండల నూతన తహశీల్దార్‌గా ఎ.వి. రమణమ్మ శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ఒంటిమిట్ట సిబ్బంది నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలోని నాయకులు, కార్యకర్తలు ఏదైనా సమస్యపై కార్యాలయానికి వస్తే వెంటనే పరిష్కరించాలని ఆమెను కోరారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల ప్రధాన కార్యదర్శి బొబ్బిలి రాయుడు, నామాల వెంకటయ్య, పిపి రమణ, వీరాంజనేయుడు, ఎంపిటిసి సుబహాన్ బాషా, ముద్దుకృష్ణారెడ్డి, నామాల వెంకటసుబ్బయ్య, సాయిశీను, పత్తి సుబ్బరాయుడు, వినోద్‌రెడ్డి, ప్రతాప్‌రెడ్డి పాల్గొన్నారు.

సింహాద్రిపురం : మండలంలో రెవెన్యూ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటామని తహశీల్దార్ గుర్రప్ప పేర్కొన్నారు. అన్నమయ్య జిల్లా నుంచి బదిలీపై వచ్చి శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో పెండింగ్‌లో ఉన్న రెవెన్యూ సమస్యలు పరిష్కరి స్తామన్నారు. ప్రజలు, రైతులకు అందుబాటులో ఉంటామన్నారు. అంతకు ముందు ఆర్‌ఐ షేక్షావలి, సిబ్బంది పుష్పగుచ్ఛం అందజేసి ఆహ్వానం పలికారు.

ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్) : మండల తహశీల్దార్‌గా వి గంగయ్య శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. గతంలో ఈయన పోరుమామిళ్ల, తిరుపతి కలెక్టర్ కార్యాలయం, కడప కలెక్టర్ కార్యాలయంలో విధులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రొద్దుటూరులో మండల పరిధిలో ప్రభుత్వ విధి విధానాలకు అనుగుణంగా తోటి ఉద్యోగులను కలుపుకోని వెళ్తూ ప్రజలకు మేలు చేసే విధంగా పరిపాలన సాగిస్తానన్నారు.

చెన్నూరు : మండల తహశీల్దార్‌గా జీవన్ చంద్రశేఖర్ శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ఈయన నంద్యాల జిల్లా బేతంచెర్ల మండలంలో నిధులు నిర్వహిస్తూ బదిలీపై ఇక్కడికి వచ్చారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు, ప్రజలకు అందుబాటులో ఉండి వారి సమస్యలు ఎప్పటికప్పుడూ పరిష్కరిం చేందుకు కృషి చేస్తానని అన్నారు. చెన్నూరు ఎన్నికల సందర్భంగా ఇక్కడికి వచ్చిన నిధులు నిర్వహిస్తున్న ప్రకాష్ బాబు సొంత జిల్లా కర్నూల్‌కు బదిలీపై వెళ్లారు.

జస్టిస్ చంద్రచూడ్ కమిటీ నిర్ణయం రాజ్యాంగ విరుద్ధం

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్)

జస్టిస్ చంద్రచూడ్ కమిటీ నిర్ణయం రాజ్యాంగ వ్యతిరేకమని వర్గీకరణ వ్యతిరేకంగా రాష్ట్ర మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు రామాజీ ఇమ్మా నుయేల్ ఆధ్వర్యంలో మాల మహానాడు రామాజీవర్గం నిరసన ర్యాలీ చేపట్టారు. శుక్రవారం ప్రొద్దుటూరు పట్టణంలో పాత బస్టాండ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా కడప జిల్లా అధ్యక్షులు ఉల్లి కిరణ్ మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి కులాలను, మతాలను పెంచి పోషించి ఘర్షణ పాల్పడేలా చిచ్చుపెడుతోందన్నారు. జస్టిస్ చంద్రచుడ్ కమిటీ ఏదైతే ఎస్‌సి వర్గీకరణ రాష్ట్ర ప్రభుత్వాలకు చేసుకోవచ్చు అని తీర్పు ఇచ్చిందో ఇది పూర్తి రాజ్యాంగ విరుద్ధ మన్నారు. కడప జిల్లా ఉపాధ్యక్షులు సంగటి పుల్లయ్య మాట్లాడుతూ సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు దళిత బిడ్డలకు అన్యాయం జరుగుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మేకల ఓబులేసు, యువజన కార్యదర్శి సి కె కుమార్ పాల్గొన్నారు. **కొండాపురం :** వర్గీకరణ వద్దు, ఐక్యత ముద్దు అని కొండాపురం మండల తహశీల్దార్ కార్యా లయం ఎదుట మాల మహానాడు నాయకులు శుక్రవారం నిరసన వ్యక్తం చేశారు. అనంతరం సీనియర్ అసిస్టెంట్ సిద్దికాకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు ఎం మనోహర్ బాబు మాట్లాడుతూ 2005వ సంవత్సరంలో వర్గీకరణ చేసే అధికారం రాష్ట్రాలకు లేదని, ఇది పూర్తి రాజ్యాంగ విరుద్ధం అని సుప్రీంకోర్టు కొట్టేసిందన్నారు. బిజె పి ప్రభుత్వం అధికారం లోనికి వచ్చినప్పటి మాదిగ సామాజిక వర్గ ఓట్ల కోసం ఎస్‌సి వర్గీకరణ చేయాలని కుట్ర చేసిందన్నారు. చంద్రచుడ్ జస్టిస్ ఆధ్వర్యంలో ఏడుగురితో ఎస్‌సి వర్గీకరణ ఎలా చేస్తారని ప్రశ్నించారు. ఇది బిజెపి రాజకీయ కుట్ర అని పూర్తిగా అర్థం అవుతుంది. కార్యక్రమం లో మాలమహానాడు నాయకులు యం. మనోహర్ బాబు, యం. జయంతు, పి. చిన్న,యం.అరుణ్ కార్తీక్, సి. పుల్లయ్య,పి. రంజిత్, టి. కృపాకర్, జి.కిరణ్ జి,సురేష్, యం. చిన్న పుల్లయ్య టి. రాజేష్ పాల్గొన్నారు.

నేడు ట్రిపుల్‌ఐటి రెండవ జాబితా విడుదల

ప్రజాశక్తి - వేంపల్లె

ఆర్‌జెయుకెటి పరిధిలోని ట్రిపుల్‌ఐటి 2024-25 విద్యా సంవత్సరానికి సంబంధించి మిగిలి పోయిన సీట్లకు రెండవ జాబితాను శనివారం విడుదల చేస్తున్నట్లు అడ్మిషన్ల కన్వీనర్ అమరేంద్ర కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ట్రిపుల్ అడ్మిషన్ల ప్రక్రియలో దాదాపు 700 పైగా సీట్లు ఖాళీగా ఉన్నట్లు చెప్పారు. అ సీట్లను భర్తీ చేసేందుకు మధ్యాహ్నం 12 గంటలకు మెరిట్ జాబితాను విడుదల చేస్తామన్నారు.

రాజోలి ఆనకట్ట నిర్మాణానికి కృషి

- కెసి కెనాల్‌కు నీటిని విడుదల చేసిన ఎమ్మెల్యే 'పుట్టా'

ప్రజాశక్తి - చాపాడు

మైదుకూరు నియోజకవర్గ రైతుల చిరకాల స్వప్నం రాజోలి ఆనకట్ట నిర్మాణానికి తన వంతు కృషి చేస్తామని ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ తెలిపారు. రాజోలి ఆనకట్ట వద్ద శుక్రవారం ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ పూజలు నిర్వహించి కెసి కాలువకు 500 క్యూసెక్కుల నీటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ శ్రీశైలం రిజ ర్వాయర్ పూర్తిస్థాయిలో నిండడంతో కెసి కెనాల్‌కు నీటిని విడుదల చేస్తున్నామన్నారు. రైతులు వరి పంటను సాగు చేసుకోవచ్చని తెలిపారు. జిల్లాలో 92 వేల ఎకరాల ఆయకట్టుకు సాగునీటిని అందించే ప్రాజెక్టు రాజోలి అని, రాబోయే ఐదు సంవత్సరాల కాలంలో నిర్మాణానికి అధిక ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు. రాజోలి నిర్మా ణంలో భాగంగా 9980 ఎకరాల భూసేకరణ చేపట్టాల్సి ఉందన్నారు. రూ.1380 కోట్లతో గత ప్రభుత్వంలో టెండర్లు కూడా పూర్తి చేశారని, వైసిపి నాయకులు ఇసుక వ్యాపారానికి పరిమితం అయ్యారని విమర్శి ంచారు. గత ముఖ్యమంత్రులు వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి. జగన్మోహన్‌రెడ్డిలు శిలా ఫలకాలకే పరిమిత మయ్యారన్నారు. చంద్రబాబు హయాంలో జపాన్ నిధులతో కెసి కెనాల్ కాలువ ఆధునీకరణ పనులు చేపట్టి చేశారన్నారు. రాజోలి ఆనకట్ట నిర్మాణం పాటు అలగనూరు రిజ ర్వాయర్ కూడా ఆధునీకరణ చేపడతామని ఈ సందర్భంగా సూ చించారు. కార్యక్రమంలో కెసి కెనాల్ అధికారులు, చాపాడు , దువ్వూరు, మైదు కూరు టిడిపి మండల శాఖ అధ్యక్షులు అన్నవరం సుధాకర్ రెడ్డి, వెంకట రమణారెడ్డి, భీమయ్య, టిడిపి రైతు విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షుడు నాయ కులు ధనపాల జగన్, టిడిపి నాయకులు పెరుగు నారాయణ యాదవ్, గుత్తి నారాయణ యాదవ్, క్రిష్ణ,రామచంద్ర నాయుడు, నాగ మోహన్, రైతులు పాల్గొన్నారు.

నీటిని విడుదల చేస్తున్న ఎమ్మెల్యే, నాయకులు

'బిడ్డకు తల్లిపాలు శ్రేయస్కరం'

ప్రజాశక్తి - బద్వేలు

ప్రపంచ తల్లిపాల వారోత్సవాల సందర్భంగా పట్టణంలోని సుందరయ్య కాలనీ అంగన్వాడీ స్కూలులో ఘనంగా తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ సూపర్‌వైజర్ అరుణ మాట్లాడుతూ తల్లిపాల ప్రాముఖ్యతను గురించి వివరించారు. పుట్టిన బిడ్డకు తల్లిపాలు కాన్పు అయిన గంటలోపే బిడ్డకు పట్టించాలని, దీనివల్ల బిడ్డ రోగనిరోధక శక్తి పెరిగి ఆరోగ్యంగా ఉంటారని చెప్పారు. మొదటి ఆరు మాసాలు బిడ్డకు తల్లిపాలే శ్రేయస్కరమని, దీనివల్ల తల్లులకు రొమ్ము కేన్సర్, షుగర్ వ్యాధి లాంటివి రాకుండా నివారించవచ్చని తెలిపారు. కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్‌వైజర్లు, ఎఎన్‌ఎం, అంగన్వాడీ టీచర్లు, ఆశావర్కర్లు, గర్భిణులు, బాలింతలు పాల్గొన్నారు. **ముద్దనూరు :** ముర్రు పాలు బిడ్డకు అమృతం లాంటివని తల్లిపాలతో బిడ్డకు రోగ నిరోధక శక్తి లభిస్తుందని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి కరిష్మా అన్నారు. మండలంలోని పెనికలపాడు, కొత్తపల్లి,తిమ్మాపురం గ్రామాల్లోని అంగన్వాడీ కేంద్రాల్లో శుక్రవారం పిహెచ్ సి వైద్యాధికారి ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఆరోగ్య విస్తరణ అధికారి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ గర్భిణులు, బాలింతలకు తల్లిపాల ప్రాముఖ్యత గురించి తెలిపారు. తల్లిపాలు బిడ్డకు టీకాలాగా పనిచేస్తాయన్నారు. కార్యక్రమంలో హెల్త్ సూపర్ వైజర్ శోభాకుమారి, అంగన్వాడీ కార్యకర్తలు ప్రమీల, హైమావతి, వైద్య సిబ్బంది, మహిళలు పాల్గొన్నారు. **గోపవరం :** బిడ్డకు పాలు ఇవ్వడం వల్ల రోగ నిరోధకశక్తి పెరుగుతుందని తొట్టిగారిపల్లె వైద్య అధికారి డాక్టర్ వినయ్‌కుమార్ అన్నారు. శుక్రవారం బద్వేల్ మండల ంలోని తొట్టిగారి పల్లె తిరువెంగళపురంలో తల్లిపాల వారోత్సవాలు శుభ్రతపై కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్య అధికారి మాట్లాడుతూ పిల్లలకు డబ్బా పాలు అలవాటు చేయకూడదన్నారు. పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. కార్యక్రమంలో మలేరియా సబ్ యూనిట్ అధికారి బ్రహ్మాజీ సిహెచ్‌ఒ చంద్రావతి, సూపర్‌వైజర్ వెంకటమ్మ, హెల్త్ అసిస్టెంట్లు జనార్ధన్ రావు, మహమ్మద్ ఖాసిం, శ్రీరాములయ్య పాల్గొన్నారు

సంస్కారం లేని విద్య సమాజానికి ప్రమాదకరం

మాట్లాడుతున్న పిసిసి మీడియా ఛైర్మన్ తులసిరెడ్డి

ప్రజాశక్తి - వేంపల్లె

సంస్కారం లేని విద్య సమాజానికి చాలా ప్రమాదకరమని పిసిసి మీడియా ఛైర్మన్ తులసిరెడ్డి అన్నారు. శుక్రవారం స్థానిక నారాయణ పాఠశాలలో ఫ్రెషర్స్ డే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ విద్యార్థి దశ జీవితంలో స్వర్ణ యుగం లాంటిదని అన్నారు. ఆత్మ విశ్వాసంతో దేనినైనా సాధించవచ్చు అన్నారు. ప్రతి విద్యార్థీ కష్టపడి, ఇష్టపడి చదవాలని కోరారు. 'కలలు కనండి - సాకారం చేసుకోండి' అని ఎపిజె అబ్దుల్ కలాం ఇచ్చిన సందేశాన్ని పాటించాలనిఉద్బోధించారు. తరగతిలో ఉపాధ్యాయులు చెప్పిన ఎప్పటికప్పుడూ నేర్చుకోవాలని చెప్పారు. జూనియర్ విద్యార్థులు సీనియర్ విద్యార్థులతో స్నేహభావంతో ఉండాలని సూచించారు. ప్రశాంత వాతావరణంలో పాఠశాల ఉందని కాబట్టి విద్యార్థులు ఎక్కువగా చదువుపై దృష్టి పెట్టాలని చెప్పారు. చదువు అనేది సంస్కారాన్ని నేర్పుతుందని చెప్పారు. క్రమ శిక్షణతో ప్రణాళిక బద్దంగా విద్యను నేర్చుకొంటే ఉన్నత స్థాయికి ఎదిగేందుకు అవకాశం ఉందని చెప్పారు. రోజూ పాఠశాలకు సక్రమంగా రావాలని కోరారు. కార్యక్రమంలో మాజీ జడ్‌పిటిసి డాక్టర్ ఎస్‌ఎఫ్ బాషా, టిడిపి మండల పరిశీలకుడు రఘునాథ్ రెడ్డి, నారాయణ పాఠశాల కరస్పాండెంట్ నారాయణరెడ్డి, కాంగ్రెస్ నాయకులు ఉత్తన్న, రామకృష్ణ, వినయ్ శివ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మూడు ఎకరాలు భూ పంపిణీ చేయాలి : సిపిఎం

ప్రజాశక్తి - జమ్మలమడుగు రూరల్

జిల్లాలోని ప్రభుత్వ భూములు విస్తారంగా ఉన్నాయని, వాటిని ప్రతి కుటుంబానికి మూడు ఎకరాలు పంపిణీ చేయాలని సిపిఎం పట్టణ కార్యదర్శి జి. ఏసుదాసు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన స్థానిక ఎన్‌జిఒ కార్యాలయంలో విలేకర్లతో మాట్లాడుతూ జిల్లాలో ప్రభుత్వ భూములు అర్హులకు కాకుండా అనర్హులకు, రాజకీయ పలుకుబడి కలిగిన వారు బినామీ పేర్లతో కొన్ని వేల ఎకరాలను అన్యాక్రాంతం చేస్తున్నారని వాపో యారు. జిల్లాలో ఉన్న కొన్ని మండ లాలలో ప్రభుత్వ భూములను ఆక్రమిం చడానికి భూ కబ్జాదారులు పెరిగిపో తున్నారన్నారు. దాదాపు 12 సంవ త్సరాల నుంచి అసైన్‌మెంట్ కమిటీ ఏర్పాటు చేయలేదని వాపోయారు. రాష్ట్రంలో ఉన్న ప్రధాన పార్టీలు తెలుగుదేశం, వైసిపి ప్రభుత్వ పరిపాలనలో అసైన్మెంట్ కమిటీ నిర్వహించకుండా వేలాది ఎకరాలను దొంగ పాస్‌పుస్తకాలను సృష్టించి రెవెన్యూ అధికారులకు ఆన్‌లైన్ చేస్తున్నారని పేర్కొన్నారు. పేదలకు భూ పంపిణీ విస్మరించారు. నూతనంగా ఏర్పడిన రాష్ట్ర ప్రభుత్వ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కబ్జాలపై శ్వేతపత్రం విడుదల చేసి వదిలివేయడం సరికాదన్నారు. ప్రభుత్వ భూములపై ప్రత్యేక దర్యాప్తు చేపట్టా లన్నారు. భూకబ్జాదారుల వద్ద నుంచి భూములు స్వాధీనం చేసుకోవాలన్నారు. భూ కబ్జాదారులపై ల్యాండ్ గ్రాభింగ్ కేసులు నమోదు చేయాలన్నారు. భూ సిలింగ్ యాక్ట్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో సిపిఎం నాయకులు ఏ వినయ్ కుమార్, ఆదాము, మున్నా పాల్గొన్నారు.

పత్తిలో గులాబీ రంగు పురుగును అరికడదాం

ప్రజాశక్తి - జమ్మలమడుగు రూరల్

పత్తిలో గులాబీ రంగు పురుగును అరికడదామని ఎఒ చంద్ర శేఖర్ రెడ్డి తెలిపారు. శుక్రవారం మండల పరిధిలోని పొన్నతోట గ్రామంలో రైతు బాల అంతయ్య సాగు చేసిన పత్తి పంటను విఎఎ బాషతోకలిసి పరిశీలించారు. అనంతరం ఏఓ చంద్ర శేఖర్ రెడ్డి మాట్లాడుతూ పత్తి పంట సాగుచేసి 65 రోజులైనా, వర్షాభావ పరిస్థితుల వల్ల రసం పీల్చే పురుగుల ఉధ్ధృతి అధికంగా ఉందన్నారు. పచ్చ దోమ, తెల్ల దోమ, తామర పురుగుల నివారణకు పసు పచ్చని జిగురు పల్లాలను పొలంలో ఏర్పాటు చేయడంతో అరికట్ట వచ్చన్నారు. గులాబీ రంగు పురుగు పంటను ఆశించకుండా పక్షి స్థావరాలను, లింగాకర్షక బుట్టలను ఏర్పాటు చేపించామన్నారు. కార్యక్రమంలో రమేష్, రైతు పాల్గొన్నారు.

పరిశుభ్రతపై దృష్టి సారించాలి

ప్రజాశక్తి - సింహాద్రిపురం

గ్రామాలలో పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి సాధించాలని ఎంపిడిఒ సల్మాన్ రాజ్ పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని బిధనంచర్ల గ్రామంలో పారిశుధ్యాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ముఖ్యంగా రోడ్డుపైన మురుగునీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలన్నారు. మురుగునీటి కాలవలలో దోమలు వ్యాపించకుండా బ్లీచింగ్ పౌడర్ స్ప్రే చేయాలని సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో ఇఒపిఆర్‌డి పద్మనాభ రెడ్డి, పంచాయతీ సెక్రెటరీ, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

రాకపోకలకు అంతరాయం

ప్రజాశక్తి - కడప

కడప నగరం అక్కయపల్లి, తిలక్ నగర్ 2లో రోడ్డును ఆక్రమించి గోడ నిర్మాణం చేపడుతున్నారని, ఇందువల్ల రహదారిలో రాకపోకలకు చాలా అంతరాయం ఏర్పడిందని స్థానిక ప్రజలు కమిషనర్ ఆఫీస్‌లో సంబంధిత అధికారులకు మొర పెట్టుకున్నారు. రోడ్డు ఆక్రమణకు గురి కావడం వల్ల అత్యవసర పరిస్థితుల్లో అంబులెన్స్, వాహనాలు రావడానికి చాలా ఇబ్బందిగా ఉందని, గనుక వెంటనే అధికారులు విచారణ చేపట్టి సమస్యను తీర్చాలని ప్రజలు వాపోతున్నారు. కార్యక్రమంలో జయమ్మ, మధు సుధన, అమరావతి, ఈరమ్మ, హిమాంబి, శ్రీదేవి, భాగ్యవతి, నాగ లక్ష్మమ్మ, రాజేశ్వరి పాల్గొన్నారు.

ప్రమాదకరంగా విద్యుత్ స్తంభం

ప్రజాశక్తి - చాపాడు

మండల పరిధిలోని గుంత చియ్యపాడు వడ్డెర కాలనీలో వెంకటమ్మ ఇంటి వద్ద విద్యుత్ స్తంభం దెబ్బతిని ఇంటిపైకి ఒరిగి ప్రమా దకరంగా మారింది. స్తంభం మధ్య లో విరగడంతో ఒక వైపుకు ఒరిగింది. విద్యుత్ వైర్లు గోడలకు తగులుతుండడంతో విద్యుత్ షాక్ కొడు తోందని సమస్యను పలు మార్లు విద్యుత్‌శాఖ అధికారులకు పలుమార్లు ఫిర్యాదు చేసినా ఏమాత్రం ఉపయోగం లేదని స్థానికులు వాపోయారు. ఉన్నతాధికారులు స్పందించి నూతన స్తంభాన్ని ఏర్పాటు చేయాలని పేర్కొంటున్నారు. గత వారంలో వెంకటరమణ నూతనంగా ఏర్పాటు చేసిన గోడలకు నీరు పడుతుండగా విద్యుత్ షాక్‌కు గురైనట్లు స్థానికులు తెలిపారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి విద్యుత్ స్తంభాన్ని తొలగించి నూతన స్తంభాన్ని ఏర్పాటు చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

ఇంటిపై వాలిన విద్యుత్ స్తంభం

రాజశ్రీ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు, ప్రొద్దుటూరు

O.S.No. 188/2020

డా॥ వై.కె.శివారెడ్డి, 78 సం॥లు, S/o కంచిరెడ్డి, R/o. D.No. 3/1201, TB Road, ప్రొద్దుటూరు వైఎస్ఆర్ జిల్లా. ...వాది

Vs

ఎమ్.జయకుమారి, 39 సం॥లు, D/o ఎమ్.దైవాదీనం, R/o.D.No.6/168, L.M.కాంపౌండ్, ముద్దనూరు టౌన్, వైఎస్ఆర్ జిల్లా. ...ప్రతివాది

కోర్టు సమను

పై తెలిపిన వాది, మీపైన దావా ప్రోనోటు మొత్తం 3,20,000/- (ప్రోనోటు తేది 21.6.2019) రాబట్టు కొనుటకు పై కేసును దాఖల చేసివున్నారు. మీ యొక్క హాజరుకు గాను రాజశ్రీ కోర్టు వారు 22.08.2024 తేదికి వాయిదా వేసివున్నారు. కావున మీరు కానీ, మీ తరపున వకీలు గానీ పై 22.08.2024వ తేదీన 10.30 గం॥లకు హాజరై మీ యొక్క ఆక్షేపణలు తెలుపుకోవలెను. అట్లు మీరు హాజరు కాని ఎడల మీ పరోక్షమున దావా O.S.188/2020 తీర్మానించబడునని తెలుపడమైనది.

//By Order of the Court//

B.SUBBA REDDY, B.Com., B.L.,
Advocate,
KAMALAPURAM

విద్యార్థులకు కంటి వైద్య పరీక్షలు చేస్తున్న వైద్యులు

విద్యార్థుల్లో దృష్టి లోప నివారణే ప్రభుత్వ లక్ష్యం

- జిల్లా అంధత్వ నివారణ సంఘం అధికారి సుధాకర్‌రెడ్డి

ప్రజాశక్తి - పులివెందుల టౌన్

దృష్టిలోపం లేని విద్యా వ్యవస్థను రూపొందించడమే ప్రభుత్వ లక్ష్యమని జిల్లా ఆంధత్వ నివారణ సంఘం అధికారి సుధాకర్ రెడ్డి అన్నారు. శుక్రవారం మున్సిపల్ పరిధిలోని బ్రాహ్మణపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జిల్లా అంధత్వ నివారణ సంస్థ ఆధ్వర్యంలో కంటి చూపు పై అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థిని విద్యార్థులకు కంటి పరీక్షలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా అంధత్వ నివారణ సంఘం నేత్రాధికారి సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ఉన్నత చదువులు అందుకోవాలి అంటే కంటి చూపు ప్రధానం అని, కావున తలనొప్పి, కంటి నుండి నీరు కారడం, చూపు సరిగా కనిపించక పోవడం లాంటి సమస్యలు ఉంటే వెంటనే దగ్గర లోని కంటి వైద్యులను సంప్రదించి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ప్రధానోపాధ్యాయురాలు మార్తమ్మ మాట్లాడుతూ ప్రభుత్వం జాతీయ అంధత్వ నివారణ సంస్థచే నిర్వహిస్తున్న కంటి పరీక్షలు ప్రతి విద్యార్థీ సద్వినియోగం చేసుకోవాలని ఆమె పేర్కొన్నారు. విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించి, దృష్టి లోపం ఉన్న విద్యార్థులను గుర్తించి వారికి ఉచిత మందులు , కంటి అద్దాలు అందిస్తామన్నారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం,స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు,ఏఎన్ఎం శైలజ,ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

అసాంఘిక కార్యకలాపాలపై ప్రత్యేక దృష్టి

- డిఎస్‌పి బుక్కే మురళీనాయక్

ప్రజాశక్తి -పులివెందుల రూరల్

అసాంఘిక కార్యకలాపాలపై ప్రత్యేక దృష్టికి నివారణకు చర్యలు తీసుకుంటామని పోలీస్ సబ్ డివిజన్ డిఎస్‌ఎ బుక్కె మురళీ నాయక్ పేర్కొన్నారు. శుక్రవారం ఆయన నూతన డిఎస్‌పిగా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను ప్రభుత్వ బదిలీల్లో భాగంగా చిత్తూరు జిల్లా కల్యాణ డ్యాం పిటిసిలో పని చేస్తూ పులివెందులకు బదిలీపై వచ్చానని చెప్పారు. తాను 1996లో ఎస్‌ఐగా బాధ్యతలు స్వీకరించి కర్నూలు, కడప జిల్లాల్లో వివిధ పోలీస్ స్టేషన్ పరిధిలో పనిచేశానని తెలిపారు. ఎస్‌ఐ నుంచి సిఐగా కోవెలకుంట్ల స్టేషన్‌లో బాధ్యతలు చేపట్టానని చెప్పారు. కడప, అన్నమయ్య జిల్లాలోని పోరుమామిళ్ళ, కడప క్రైమ్ బ్రాంచ్, జమ్మల మడుగు, రాజంపేట కేంద్రాలలోని స్టేషన్ లో సిఐగా విధులు నిర్వహించానని తెలిపారు. తరువాత డిఎస్‌పిగా ఉద్యోగోన్నత పొంది కళ్యాణ్ డ్యాం పిటిసికి బదిలీ అయ్యాయని, అక్కడ మూడేళ్లుగా విధులు నిర్వహించి ఇప్పుడు పులివెందుల డిఎస్‌పిగా బాధ్యతలు చేపట్టానని వివరించారు. గతంలో కడప జిల్లాల్లో దాదాపు ఏడేళ్లు విధులు నిర్వర్తించడంతో ఈ ప్రాంతం పైన, ఈ ప్రాంత వ్యవహార శైలిపై అవగాహన ఉందన్నారు. ఈ ప్రాంతంలో జరిగే అసాంఘిక కార్యకలాపాలపై ప్రత్యేక దృష్టి పెట్టి అరికట్టేందుకు కృషి చేస్తానన్నారు.

ఆసుపత్రికి వెళ్లి పింఛను పంపిణీ

ప్రజాశక్తి -ఖాజీపేట : మండలం పరిధిలోలోని చెముళ్ల పల్లె పంచాయతీ మునిపాక గ్రామానికి చెందిన సుబ్బరాయుడు గుండెకు బైపాస్ సర్జరీ కోసం కర్నూల్ ఒమేగా ఆసుపత్రి వెళ్లి చికిత్స తీసుకుంటున్నారు. ఈయన ఎన్టీఆర్ భరోసా పింఛను లబ్ధిదారుడు. శుక్రవారం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్, టిడిపి నాయకులు రెడ్యం వెంకటరామి రెడ్డి సొంత ఖర్చుతో సచివాలయం సిబ్బ ంది సుబ్బారెడ్డితో కలిసి కర్నూలులో ఆస్పత్రికి వెళ్లి సుబ్బారాయుడుకు పింఛను అందజేశారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు సంతోషం వ్యక్తం చేశారు. **మైదుకూరు :**పట్టణంలోని విజయనగర్ కాలనీకి చెందిన లబ్ధిదారుడు కటారి అరుణ్ కుమార్ తిరుపతిలోని స్విమ్స్ హాస్పిటల్లో చికిత్స పొందుతున్నారు. పింఛను పంపిణీ కార్యక్రమంలో భాగంగా మైదుకూరు పదో వార్డు అమెనీటిస్ సెక్రటరీ ముని శంకర్ రాజు తన సొంత ఖర్చులతో శుక్రవారం తిరుపతికి వెళ్లి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న లబ్ధిదారుడికి రూ. 10 వేల పింఛను అందజేశారు. సచివాలయ ఉద్యోగి ముని శంకర్ రాజుకు కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు. తిరుపతికి వెళ్లి పింఛను పంపిణీ చేసిన సందర్భంగా మైదుకూరు పురపాలక మున్సిపల్ కమిషనర్ జబ్బార్ మియా మునిశంకర్ రాజును ప్రత్యేకంగా అభినందించారు.

IN THE COURT OF THE HONORABLE ADDITIONAL SENIOR CIVIL JUDGE, KADAPA

I.P.NO. 34 /2024

Yellala Chandra S/o Chinna Chennaiah, Hindu, aged about 41 years, Aadhar No.9684 3922 4950, business, residing at C. Kothapalli Village, Vallur Mandal, Kadapa District.

...Petitioner/Debtor

Vs

1. Nimmakayala Subba Reddy, S/o Rami Reddy, Hindu, aged about 60 years, Aadhar number not known, business, residing at Adinimmayapalli Village, Vallur Mandal, Kadapa District.
2. Nimmakayala Krishna Reddy S/o Venkata Reddy, Hindu, aged about 50 years, Aadhar number not known, business, residing at Adinimmayapalli Village, Vallur Mandal, Kadapa District.
3. Nimmakayala Sesha Reddy S/o Rami Reddy, Hindu, aged about 55 years, Aadhar number not known, business, residing at Adinimmayapalli Village, Vallur Mandal, Kadapa District.
4. Nimmakayala Jayarami Reddy S/o Pedda Venkata Reddy, Hindu, aged about 70 years, Aadhar number not known, business, residing at Adinimmayapalli Village, Vallur Mandal, Kadapa District.
5. Nimmakayala Venkatarami Reddy S/o Jayarami Reddy, Hindu, aged about 50 years, Aadhar number not known, business, residing at Adinimmayapalli Village, Vallur Mandal, Kadapa District.
6. Kamanuru Abbayya Reddy S/o Verra Reddy, Hindu, aged about 45 years, Aadhar number not known, business, residing at Adinimmayapalli Village, Vallur Mandal, Kadapa District.
7. Savidi Mallamma W/o Subbaramudu, Hindu, aged about 40 years, Aadhar number not known, business, residing at Kothagarivaripalli Village, Vallur Mandal, Kadapa District.
8. Mallala Nadipi Ankanna S/o Pedda Chennaiah, Hindu, aged about 50 years, Aadhar number not known, business, residing at C. Kothapalli Village, Vallur Mandal, Kadapa District.
9. Mamilla Nageswara Reddy S/o Eswara Reddy, Hindu, aged about 26 years, Aadhar number not known, business, residing at C. Kothapalli Village, Vallur Mandal, Kadapa District.
10. Chilumuru Vasudeva Reddy S/o Eswar Reddy, Hindu, aged about 55 years, Aadhar number not known, business, residing at C. Kothapalli Village, Vallur Mandal, Kadapa District.
11. Mopuri Subba Reddy S/o Sesha Reddy, Hindu, aged about 45 years, Aadhar number not known, business, residing at Koppolu Village, Vallur Mandal, Kadapa District.
12. Adimulam Raghava S/o Gangulaiah, Hindu, aged about 26 years, Aadhar number not known, business, residing at C. Kothapalli Village, Vallur Mandal, Kadapa District.
13. Adimulam Gangulaiah S/o Gangulaiah, Hindu, aged about 70 years, Aadhar number not known, business, residing at C. Kothapalli Village, Vallur Mandal, Kadapa District.
14. Chilumuru Bhaskar Reddy S/o Narayana Reddy, Hindu, aged about 50 years, Aadhar number not known, business, residing at C. Kothapalli Village, Vallur Mandal, Kadapa District.
15 Shaik Mabasha S/o Bismilla, Muslim, aged about 55 years, Aadhar number not known, business, residing at Vallur Town and Mandal, Kadapa District.
16. Mallala Nagalakshimi W/o Nadipi Venkanna, Hindu, aged about 45 years, Aadhar number not known, business, residing at C. Kothapalli Village, Vallur Mandal, Kadapa District.
17. Chilumuru Lokeswara Reddy S/o Ramakrishna Reddy, Hindu, aged about 60 years, Aadhar number not known, business, residing at C. Kothapalli Village, Vallur Mandal, Kadapa District.
18. Galam Chinna Obulesu, father's name not known, Hindu, aged about 50 years, Aadhar number not known, business, residing at Pagadalapalli Village, Vallur Mandal, Kadapa District.
19. Chilumuru Giri Subba Reddy S/o Chinna Subba Reddy, Hindu, aged about 35 years, Aadhar number not known, business, residing at Esukapalli Village, Vallur Mandal, Kadapa District.
20. Chilumuru Chinna Subba Reddy S/o Chinna Subba Reddy, Hindu, aged about 55 years, Aadhar number not known, business, residing at Esukapalli Village, Vallur Mandal, Kadapa District.
21. Chilumuru Venkata Subba Reddy S/o Chinna Subba Reddy, Hindu, aged about 40 years, Aadhar number not known, business, residing at Esukapalli Village, Vallur Mandal, Kadapa District.
22. Mamilla Nageswara Reddy S/o Sreenivasulu, Hindu, aged about 25 years, Aadhar number not known, business, residing at C. Kothapalli Village, Vallur Mandal, Kadapa District.
23. Udaygiri Sareen Basha S/o Chinna Nagur, aged about 35 years, Aadhar number not known, business, residing at C. Kothapalli Village, Vallur Mandal, Kadapa District.
24. Chilumuru Siva Prasad Reddy S/o Sivaraja Reddy, Hindu, aged about 35 years, Aadhar number not known, business, residing at C. Kothapalli Village, Vallur Mandal, Kadapa District.
25. Mamilla Nagaraja Reddy S/o Nagi Reddy, Hindu, aged about 55 years, Aadhar number not known, business, residing at C. Kothapalli Village, Vallur Mandal, Kadapa District.

...Respondents/Creditors

NOTICE

పై ఐ.పి.దావా నందు రాజశ్రీ కోర్టు వారి ఆదేశం మేరకు ప్రతివాదులు అయిన మీరు హాజరగుటకు మీ ఆక్షేపణలు తెలియజేయుటకు 30.08.2024వ తేదీన వాయిదా యుంటూయున్నది. కావున మీరు 30.08.2024వ తేదీన ఉదయం 10.30 గం॥లకు పై రాజశ్రీ కోర్టు నందు మీరు స్వయముగా గానీ, వకీలు ద్వారా గానీ మీ ఆక్షేపణలు తెలియజేయగలరు. లేనిచో మీ పరోక్షముగా తీర్మానించబడునని తెలియజేయడమైనది.

//By Order of the Court//

T. MOHAN KRISHNA,
DUGGARAJUARAVIND,
Y. KISHORE
Advocates, KADAPA.